రోయ్ లే-అవుట్‌లో
40x40 కమర్షియల్ గొడౌన్ గ్రౌండ్ ఫ్లోర్
40x40 ఫస్ట్ ఫ్లోర్
అద్దెకు ఇవ్వబడును
కాంటాక్ట్ నెంబర్లు 9441937973 9440343432
నియర్ జోసెఫ్ కాన్వెంట్, శ్రీకాకుళం.



సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
మంగళవారం 8-10-2024
సంపుటి: 20 సంచిక: 167
పేజీలు: 4 వెల: రూ.1



ICL COURIER
INTERNATIONAL COURIER & CARGO
విదేశాలకు అతి తక్కువ ధరలో వేగవంతమైన సర్వీసు
పచ్చళ్లు ▸ బట్టలు ▸ పిండివంటలు ▸ బుక్స్ ▸ స్వీట్స్ ▸ మెడిసిన్స్ మొదలగునవి పంపించబడును.
- Free Door Step Pickup - World wide Services
- Low Cost & Fastest Delivery - Easy Online Tracking
- Safe & Secure Delivery - Free Box Packing
దూదివారి కోవెల ప్రక్కన, చిన్నబజార్ రోడ్, శ్రీకాకుళం.
9989172822, 9505944472, 9248199493



SOLVE ACADEMY
Dwaraka Nagar 3rd Line, Data Pro Apartment 3rd Floor, Visakhapatnam.
Ramakrishna Nagar, Behind RTC Complex, Srikakulam, A.P. - 532001.
SSC CONSTABLES &RRB GROUP -D OUR TARGET
*CRASH COURSE (2 Months) 5000 ₹ Only
COMPETITIVE EXAMS COACHING!!!
JOIN TODAY
• 6 HOURS DAILY CLASSES
• COVER COMPLETE SYLLABUS
• ARITHMETIC/REASONING/GS/GK/ENGLISH
• CHAPTER WISE TESTS
• GRAND TESTS
• COURSE PRINTED MATERIAL
FOR MORE INFORMATION
75690 89825, 90595 20982
86881 72010, 90300 28181



19th Anniversary
Enjoy with JMR Food
మా సంస్థ 19 సం॥లు విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవం సందర్భంగా మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇదే అభిమానాన్ని మున్ముందు అందిస్తారని ఆశిస్తూ...
ఆధునీకరించిన వాతావరణంలో
★ టిఫిన్స్: వెజ్ & నాన్‌వెజ్ (7 AM to 11 AM)
(సామాన్యులకు అందుబాటు ధరలలో)
★ సౌత్ ఇండియన్ వెజ్ మీల్స్ ★ ఇండియన్ ★ చైనీస్ ★ తందూరి ★ డిజర్ట్స్
Estd 2005
JMR RESTAURANT
టూ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా, శ్రీకాకుళం ✆ 83318 23334


## 'ఆసరా' ఆమ్యామ్యా వాస్తవమే!

● అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చిన సంఘ సభ్యులు
● గతంలోనూ సీసీపై ఫిర్యాదులు
● బాధితులనే బలిచేసిన వైకాపా
● 'సత్యం' కథనంతో కదలిక




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం క్లస్టర్‌లో మహిళా స్వయంశక్తి సంఘాల సీసీ ఉషారాణి చేతివాటం చూపించి ప్రభుత్వ ఖజానా నుంచి అదనంగా రూ.3.20 లక్షలు - మిగతా 4లో

# రూ. 20 లక్షలకు 250 ఎకరాలు రాసిచ్చేశారు

▸ రీసర్వేలో సోంపేట భూములు మాయం
▸ విద్యుత్ సబ్‌స్టేషన్, కాలనీలు, ప్రైవేటువట
▸ 'జగద్ధాత్రి' మాదిరిగా పాత సీఎంవోలో బీజం
▸ కలెక్టర్ సీసీతో సర్వం కానిచ్చేశారు
▸ 160 మంది రైతులు ఆందోళన బాట







(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వేను ఆ పార్టీ నాయకుల అండతో రెవెన్యూ అధికారులు, సిబ్బంది అక్రమాలకు పాల్పడినట్టు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తుంది. రీ-సర్వేలో వాస్తవానికి విరుద్ధంగా భూములతో సంబంధం లేని వ్యక్తుల పేర్లను చొప్పించి రెవెన్యూ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడినట్టు బాధితులు ఆరోపిస్తున్నారు. కొత్తూరు మండలం కర్లెమ్మ రెవెన్యూ పరిధిలో వందలాది ఎకరాల పంటభూములకు సంబంధించిన రికార్డులను రెవెన్యూ అధికారులు, సిబ్బంది తారుమారు చేశారు. రీ-సర్వేలో వేరొకరి పేరును చేర్చి రికార్డులను మార్చేశారు. దీనిపై రెండు నెలలుగా రైతులు - మిగతా 4లో



NOW OPEN
The Eastern Marine Drive In
10% DISCOUNT on 999/-
FOR SATYAM SUBSCRIBERS
(A/C) FAMILY RESTAURANT
EAT. PLAY. ENJOY.
INDIAN | CHINESE | BIRYANI | TANDOORI





EASTERN MARINE DRIVE-IN
NH16 Service Road, Kushalipuram, Srikakulam
+91 9652629676 / +91 8555918685
Available On zomato


# కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు.. తక్కువ సీట్లు!



**హర్యానా :** విచిత్రం.. హర్యానాలో కాంగ్రెస్ కన్నా తక్కువ ఓట్లు తెచ్చుకున్న బీజేపీ అధిక సీట్లు సంపాదించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గత ఎన్నికల కన్నా దాదాపు 12 శాతం ఓట్లు పెంచుకొని, 40.5 శాతం ఓట్లు సాధించింది. బీజేపీ కూడా గతంలో కన్నా 3 శాతం ఓట్లు అధికంగా తెచ్చుకొని, 39.55 శాతంతో ఓట్ల పరంగా రెండో స్థానంలో నిలబడింది. గతంలో బీజేపీతో జత కట్టిన జేజేపీ తన ఉనికిని దారుణంగా కోల్పోయింది. గత ఎన్నికల్లో 14.80 శాతం ఓట్లు, 10 సీట్లు సాధించిన ఈ పార్టీ ఈసారి 0.93 శాతం ఓట్లకు పరిమితం అయింది. ఈ పార్టీ ఓటర్లు అత్యధికం కాంగ్రెస్ వైపు మళ్లారు. మొత్తంగా చూస్తే ఓట్ల మొగ్గు కాంగ్రెస్ వైపు, సీట్ల సంఖ్య బీజేపీ వైపు కనిపించింది. బహుశా ఈ కారణంతో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ విజయాన్ని ఖరారు చేశాయి. అయితే, కాంగ్రెస్‌లోని ముఠా తగాదాలు చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీ కొంప ముంచినట్టుగా రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. నియోజకవర్గ విచికిత్స చేస్తే తప్ప ఆ సంగతి తేలదు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఎన్నికల కమిషన్ సమాచారం ప్రకారం.. బీజేపీ 49 సీట్లతో హ్యాట్రిక్ సాధించింది. కాంగ్రెస్ 35 స్థానాలు తెచ్చుకొంది. బీఎస్పీ గతం కన్నా 3 శాతం ఓట్లు కోల్పోయి, 1.63 ఓట్లతో ఒక సీటు సాధించి, శాసనసభలో ప్రాతినిధ్యం పొందింది. ఇండియన్ లోకదళ్ ఒకచోట గెలుపొందగా, ఇండిపెండెంట్లు 4 చోట్ల విజయం సాధించారు. దక్షిణ హర్యానాలో కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టిన ఆప్.. జాట్ బెల్ట్‌లో కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టిన ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో అనైక్యత.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆప్‌తో పొత్తు కోసం ప్రయత్నాలు చేస్తే అడ్డుకున్న భూపెందర్ సింగ్ హుడా.. బీజేపీ నుంచి పోల్ మేనేజ్మెంట్ పాఠాలు కాంగ్రెస్ నేర్చుకోక తప్పదు. బీజేపీకి హ్యాట్రిక్ విజయం దిశగా పయనం.

### ఈ ఫలితాలు ఏం చెబుతున్నాయి?

హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎవరికి పాఠాలు నేర్పాయి? రెండు జాతీయ పార్టీలు తమ తప్పొప్పులను సరిదిద్దుకుని ముందుకు వెళతాయా? లేక రానున్న ఎన్నికల్లోనూ ఇదే తరహా ధీమాతో వ్యవహరిస్తారా? అన్నది వారి విజ్ఞతకే వదిలేసినా ఈ ఎన్నికల ఫలితాలు మాత్రం రెండు పార్టీలకు చెంపపెట్టు లాంటివేనని చెప్పకతప్పదు. హర్యానాలో చేతికి వచ్చిన అధికారాన్ని కాంగ్రెస్ చేజేతులా కోల్పోయింది. జమ్మూ కాశ్మీర్‌లో తీసుకున్న నిర్ణయాలతో ఆ పార్టీ అక్కడ తుడిచిపెట్టుకుపోయింది. ఈ రెండు ఫలితాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ జాతీయ పార్టీలు తగిన గుణపాఠం నేర్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

### హర్యానాలో...

హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఏడు గ్యారంటీలను ఇబ్బడిముబ్బడిగా ఇచ్చింది. ఉచితాలను తమ మ్యానిఫెస్టోలో చెప్పేసింది. కర్ణాటక, తెలంగాణ తరహాలోనే హర్యానాలో కూడా తమ విజయం ఖాయమని హస్తం పార్టీ భావించింది. దీనికి తోడు బీజేపీ పదేళ్లు అధికారంలో ఉండటంతో కచ్చితంగా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని అంచనా వేసింది. ఇలా అన్ని రకాలుగా కాంగ్రెస్ తనకు గ్రౌండ్ క్లియర్ అవుతుందని భావించింది. దీంతో నిర్లక్ష్యం కూడా కాంగ్రెస్ నేతలకు తోడయింది. నేతల మధ్య అనైక్యత, అతి విశ్వాసంతో కాంగ్రెస్ ముందుకు వెళ్లింది. బీజేపీ మూడోసారి అధికారంలోకి రావాలని, సోషల్ ఇంజినీరింగ్ చేస్తూ ముందుకు వెళ్లడంతో అత్యధిక స్థానాలను సాధించగలిగింది.

### జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో...

ఇక జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దెబ్బతింది. తాను వేసుకున్న అంచనాలు తారుమారయ్యాయి. 370 ఆర్టికల్ రద్దుతో పాటు డీ లిమిటేషన్‌తో తనకు పట్టున్న జమ్మూలో అసెంబ్లీ స్థానాల సంఖ్య పెంచుకోవడం తనకు లాభిస్తుందని కమలం పార్టీ భావించింది. దీంతోపాటు ఇతర పార్టీలేవీ బీజేపీతో కలిసేందుకు ముందుకు రాలేదు. ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వకపోవడం కూడా ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ మాత్రం కొంత వ్యూహంతో వెళ్లింది. నేషనల్ కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని ఎన్నికల బరిలోకి దిగింది. బీజేపీపై వ్యతిరేకత జమ్మూ కాశ్మీర్‌లో స్పష్టంగా కొట్టొచ్చినట్లు కనపడింది. ప్రజలు వన్‌సైడ్‌గా కాంగ్రెస్ కూటమి వైపు నిలబెట్టారు. రానున్న కాలంలో మహారాష్ట్ర, బీహార్ ఎన్నికల్లోనూ ఇదే రకమైన ధీమాను ప్రదర్శించి, అతి విశ్వాసానికి వెళితే మాత్రం ఆ ఎన్నికల్లోనూ భంగపాటు తప్పదు. హర్యానాలో ఇప్పటి వరకు జరిగిన కౌంటింగ్ చూస్తే కాంగ్రెస్‌కు 40.18 శాతం ఓట్లు పడ్డాయి. బీజేపీకి 39.50 శాతం ఓట్లు వచ్చాయి. కానీ సీట్లు మాత్రం బీజేపీకే ఎక్కువ. మొన్న ఎగ్జిట్ పోల్స్ సమయంలో కాంగ్రెస్‌కు ఓటింగ్ శాతం పెరిగిందనే అన్ని సంస్థలు అంచనా వేశాయి. దాని ప్రకారమే కాంగ్రెస్ విజయాన్ని అంచనా వేశాయి. కానీ ఇక్కడ ఓటింగ్ పెరిగినా.. సీట్లు పెరగలేదు. దీనికి కారణం ఏంటంటే.. గెలిచిన దగ్గర కాంగ్రెస్‌కు భారీ మెజార్టీలు వచ్చాయి. ఓడిన దగ్గర స్వల్ప తేడానే కనపడుతుంది. అందుకే కాంగ్రెస్‌కు ఓట్లెక్కువ.. సీట్లు తక్కువ.

**- సత్యం ఐటీడెస్క్, శ్రీకాకుళం**

## ఉద్యోగ మేళాకు భారీ స్పందన




(సత్యంన్యూస్, నరసన్నపేట)

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జాబ్‌మేళాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకి 5 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 207 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, అందులో 68 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నిరుద్యోగ యువతీ యువకులనుద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉద్యోగమేళా నిర్వహించటం సంతోషకరంగా ఉందని, నిరుద్యోగ యువతీ యువకులు అవకాశం అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాబ్‌మేళాకు హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ మాట్లాడుతూ జిల్లాలో స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజస్ ద్వారా నిర్వహిస్తున్న కోర్సెస్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.లత, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏడాది కాలంగా జీతాలు లేక అవస్థలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధుల్లో చేరిన వారికి ఇప్పటి వరకు వేతనాలు చెల్లించలేదని ఉద్యోగులు చెబుతున్నారు. ఆప్కాస్‌లో చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినా ఆ ప్రక్రియ ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. ఆప్కాస్ యాడింగ్ ఆప్షన్ ఇవ్వకపోవడం వల్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు గుర్తింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గత ఏడాది విధుల్లో చేరినవారందర్నీ ఆప్కాస్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని వారు కోరారు.

• ఎడిటోరియల్

## రాజకీయ నేతలతో సాన్నిహిత్యం ప్రమాదమే!

తెలివైన సినిమా వాళ్లు రాజకీయ నేతలకు ఎప్పుడో దూరమయ్యారు. కానీ రాజకీయ నేతలతో సాన్నిహిత్యం సినిమా వాళ్లకు ఏ తరుణంలో అయినా ప్రమాదకరమే. ఈ రోజు పవర్‌లో ఉండేవారు శాశ్వతంగా అలాగే ఉండిపోరు. రేపు వీరి విరోధులు తెరమీదకు వస్తారు. అధికారం దక్కించుకుంటారు. అప్పుడు సదరు ప్రత్యర్థులను టార్గెట్ చేయడంలో భాగంగా సినిమా వాళ్లను కూడా వాళ్లు వదలరు. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయ పరిణామాలను బట్టి అర్థం చేసుకోగల నీతి. అయితే తెలుగు సినిమా వాళ్లకు రాజకీయ నేతలతో సాన్నిహిత్యం కొత్త కాదు. ఇది చాలా పాతదే. అయితే తమ రాజకీయ ప్రత్యర్థుల వైపు నిలిచారంటూ గతంలో సినిమా వాళ్లపై కక్ష సాధింపు చర్యలు పెద్దగా ఉండేవికావు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్న 1995–2004ల మధ్యన మొత్తం టాలీవుడ్ అంతా చంద్రబాబు భజన చేసింది. ఎన్టీఆర్ కన్నా చంద్రబాబు నాయుడే ఎక్కువగా సినిమా వాళ్లను రాజకీయంలో వాడుకున్నారు. స్టార్ హీరోల దగ్గర నుంచి, కమెడియన్ల వరకూ, సినిమా స్టార్ల నుంచి సీరియళ్లలో చేసుకునేవారి వరకూ, ఆఖరికి చైల్డ్ ఆర్టిస్టులను కూడా చంద్రబాబు వదల్లేదు. అప్పట్లో చైల్డ్ ఆర్టిస్టులను వాడుకుంటూ కూడా తెలుగుదేశం పార్టీ రాజకీయ పాటలు వచ్చాయి. పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు అంటూ.. పిల్లలతో కూడా ఆడిపాడించుకున్నారు చంద్రబాబు నాయుడు. 2004 ఎన్నికల ప్రచారంలో టాలీవుడ్ పీక్స్‌కు వెళ్లింది. చిరంజీవి, వెంకటేష్‌లతో మొదలుపెడితే.. లెక్కలేనంత మంది సినిమా తారలు ఆ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రచారంలో భాగమయ్యారు. అయితే అంతమంది సపోర్ట్ చేసినా చంద్రబాబు అప్పుడు అధికారాన్ని సంపాదించుకోలేదు. చిత్తుగా ఓడిపోయారు. అప్పట్లో కాంగ్రెస్ తరఫున కూడా ఒకరిద్దరు సినిమా వాళ్లు కనిపించారు. ధర్మవరపు సుబ్రహ్మణ్యం, గిరిబాబు, విజయచందర్ ఇలా అతి తక్కువమందే. అయితే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా అప్పుడు హైదరాబాద్ కేంద్రంగా నడిచిన తెలుగు చిత్ర పరిశ్రమకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు! రామానాయుడు స్టూడియోస్ అయినా, అన్నపూర్ణ స్టూడియోస్ అయినా, రాఘవేంద్రరావు థియేటర్లకు అయినా, ఆఖరికి రామోజీ ఫిల్మ్‌సిటీకి కూడా ఇబ్బంది కలగలేదు. సినిమా పేరుతో స్థలాలు తీసుకుని వాటిని కమర్షియల్‌గా వాడుకుంటున్నారనే ఆరోపణలు రాఘవేంద్రరావు మీద అప్పుడూ ఉన్నాయి, ఇప్పుడూ ఉన్నాయి. అయితే అలాంటి వారి జోలికి వెళ్లేవారు లేరు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో సినిమా వాళ్లలో ఇందుకు సంబంధించిన భయం కనిపించింది. అందునా సినిమా వాళ్లలో చాలామందికి, ప్రత్యేకించి స్టూడియోలు, థియేటర్లు ఉన్నవారికి నూటికి నూరు శాతం ఆంధ్రా మూలాలే ఉన్నాయి. దీంతో వారికి తెలంగాణ రాష్ట్ర సమితితో ఇబ్బంది ఏర్పడుతుందనే భయం కనిపించింది. దీంతో కేసీఆర్‌ను పొగడటానికి సినిమా వాళ్లు సాగిలా పడ్డారు. అదంతా కేవలం భయంతోనే! కాంగ్రెస్ హయాంలో వీరు అలా సాగిలా పడలేదు. కుల న్యాయానికి అనుగుణంగానే వ్యవహరించారు. అయితే కేసీఆర్‌కు మాత్రం భయపడ్డారు. పొగిడారు, ప్రశంసలు కురిపించారు, అలాగే కేసీఆర్ కూడా సినిమా వాళ్లతో కానీ, ఆంధ్ర పారిశ్రామికవేత్తలతో కానీ తగవులు పెట్టుకోలేదు. ఒక్కసారి రాష్ట్రం ఏర్పడ్డాక, తన ప్రభుత్వం ఏర్పడ్డాక వారితో గిల్లుకునే పనులు పెట్టుకోలేదు. అలా కేసీఆర్–కేటీఆర్‌లతో టాలీవుడ్ చాలా కంఫర్టబుల్‌గా సాగింది. మరి అదే ఇప్పుడు టాలీవుడ్‌ను ఇబ్బంది పెడుతున్నట్టుగా ఉంది. కేటీఆర్ మీద కసితో ఉన్న కాంగ్రెస్ వాళ్లు ఏదేదో మాట్లాడుతూ ఉన్నారు, ఏదేదో ప్రచారానికి పెడుతూ ఉన్నారు. దీనికి గానూ కొంతమందిని రోడ్డుకు లాగడానికి కూడా వీరు వెనుకాడటం లేదు. దీనిపై సినిమా వారు ఏకంగా ఏమీ స్పందిచడం లేదు. సినిమా వాళ్లకు సినిమా వాళ్లు ఆచితూచే మద్దతుగా వస్తున్నారు. మరీ దూకుడుగా వెళితే మళ్లీ ఏమవుతుందనే భయం సినిమా వాళ్లలో కనిపిస్తూ ఉంది. కొందరే స్పందచగలుగుతున్నారు. మరికొందరు కామ్‌గా ఉన్నారు. ఏదేమైనా రాజకీయ నేతలతో సాన్నిహిత్యం సినిమా వాళ్లకు ప్రమాదకరమే. వారి చేతిలో అధికారం ఉన్నంత వరకూ వీరికి ఇబ్బంది లేదు, అధికారం చేతులు మారాకా లేని ఇక్కట్లు పడాల్సి వస్తుందనే తత్వం సినిమా వాళ్లకు బోధపడుతూ ఉంది. ఏపీ పార్టీలను అయితే సినిమా వాళ్లు పట్టించుకోవడం లేదు. ఎక్కడో కీరవాణి, రాజేంద్రప్రసాద్ వంటి కుల మెరికలు తప్ప అతిగా స్పందించినవాళ్లు లేరు. ఏపీలో తమ స్టూడియోలు, థియేటర్లు లేనప్పుడు అక్కడ రచ్చ తమకెందుకన్నట్టుగా ఉన్నారు. తెలంగాణ ఎపిసోడ్‌తో సినిమా వాళ్లు రాజకీయాలు ఎంత తగ్గిస్తే అంత వారికే మంచిదనే అభిప్రాయాలు మరోసారి వినిపించడానికి అవకాశం ఏర్పడింది.



## సీఈఓనే డెలివరీ బాయ్‌గా!!

### సోషల్ మీడియాలో చర్చగా ఆ దంపతుల కథ!!

గత కొద్దికాలంగా స్టీరియో టైపిక్ సంప్రదాయ పద్ధతులను బ్రేక్ చేస్తూ.. కొన్ని కంపెనీల సీఈవోలు తమ వ్యాపారాల్ని అంచనా వేయడానికి జనంలో ఉన్న టాక్ గురించి తెలుసుకోవడానికి వారే స్వయంగా కార్మికుల అవతారాలెత్తుతున్నారు. అయితే, ఇదిప్పుడే కొత్తేం కాకపోవచ్చు. మన చిన్ననాట కథల్లో కూడా ఫలానా రాజు తమ రాజ్యంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి మారువేషంలో తిరిగినట్టన్నమాట! ఎలాంటి హోటల్ ఇండస్ట్రీనే లేకుండా.. ఒక చిన్న ఐడియాను విస్తరించి ఇప్పుడు స్టార్టప్ వ్యాపార రంగంలో రారాజుగా ఎదిగి.. ఇంట్లో వంటయ్యే సమయం కంటే తక్కువ నిడివిలో ఏ రుచంటే ఆ రుచిని ఇంటికందించే జొమాటో సీఈవో కూడా ఆ అవతారమెత్తాడు గనుకే ఈ చర్చంతా!

గురుగ్రామ్‌లో జొమాటో డెలివరీ వర్కర్స్‌గా బైకుపై ఇద్దరు కలిసి వెళ్తున్నారు. కానీ, వారెవ్వరనేది ఎవ్వరి దృష్టినీ పెద్దగా ఆకర్షించలేదు. కానీ, తీరా చూస్తే వారిద్దరూ జొమాటో కంపెనీ సీఈవో దీపీందర్ గోయల్, భార్య గ్రేసియా గోయల్. ఆ పిక్చర్స్ గోయల్ దంపతుల జంట ఇన్‌స్టాలో పోస్ట్ చేయడంతో సీఈవో డెలివరీ బాయ్‌గా మారిన కథ వైరలైంది. ముఖ్యంగా వారు షేర్ చేసిన ఫోటోలను పరిశీలిస్తే దీపీందర్ గోయల్ బైక్ నడుపుతుంటే.. భార్య గ్రేసియా మొబైల్‌లో డెలివరీ చేసే పాయింట్ లొకేషన్ ఎక్కడో వెతుకుతోంది. రెండు రోజుల కోసం ఆర్డర్స్‌ను సప్లై చేసేందుకు బయటకు వెళ్లామంటూ ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ఫోటోలపై ఓ కామెంట్‌ను కూడా జత చేయడంతో ఈ విషయం కాస్తా వెలుగులోకొచ్చింది.

### నెటిజన్స్ నుంచి భిన్న స్పందనలు!

చాలామంది నెటిజన్స్ సీఈవో స్థాయిలో ఉండి హాయిగా కాలు మీద కాలు వేసుకుని కంపెనీని నడిపించకదీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్న సమయంలో ఇలా డౌన్ టూ ఎర్త్ అన్నట్టుగా రోడ్లపైకి రావడం బాగుందంటూ ప్రశంసలు గుప్పించారు. ఇక మరికొందరైతే.. ఇప్పటికైనా జొమాటో డెలివరీ కార్మికుల కష్టాలను తెలుసుకునేందుకు వచ్చి ఉంటారని స్పందించారు. మరికొందరు అలా వారి కష్టాలను ఇప్పటికైనా తెలుసుకుని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత సీఈవో దంపతులదేనంటూ కామెంట్స్ పోస్ట్ చేశారు. అసలు ఆఫీసులో మిమ్మల్ని కలవడానికే మేం ఒకింత ఉలిక్కిపడతాం, అలాంటిది మీరే ఇలా బయటకు కార్మికుల వేషాలు కట్టి రావడమేంటంటూ మరొకరు స్పందించారు. ఇలా రకరకాల భిన్న స్పందనల సమాహారంగా మారాయి.. గోయల్ దంపతుల ఇన్‌స్టా పోస్ట్ అకౌంట్స్.

### దీపీందర్ గోయెల్ ప్రస్థానం!

2008లో దీపీందర్ గోయల్ జొమాటోను ప్రారంభించారు. ఫోర్బ్స్ ప్రకారం 1.7 యూఎస్ డాలర్స్ నెట్‌వర్త్ కల్గి ఉన్న సీఈవోగా, కో–ఫౌండర్‌గా ఇప్పటికే వ్యాపారాభివృద్ధిలో దూసుకుపోతున్నారు దీపిందర్. మెక్సికన్ మాజీ మాడల్ అయిన గ్రేసియా మునోజ్‌ను ఏడాది క్రితమే పెళ్లి చేసుకున్నారు దీపిందర్. తన ఫుడ్ డెలివరీ వ్యాపారాన్ని ప్రారంభించేకంటే ముందు ఓ మల్టీనేషనల్ కంపెనీలో పని చేసిన దీపీందర్ ఆ ఉద్యోగాన్ని వదిలిపెట్టి జొమాటోతో ఓ సక్సెస్ ఫుల్ వ్యాపారిగా ఎదిగారు. ఇప్పుడు బిలియనీర్ల ఎలైట్ క్లబ్‌లోనూ దీపీందర్ పేరు చేరింది. జొమాటోలో 4.2 శాతం వాటాతో ఈ వ్యాపారవేత్త నికర విలువ అమాంతం పెరిగిపోయింది. గత రెండేళ్లల్లోనే జొమాటో షేర్స్ 300 శాతం వృద్ధి రేటుతో పైపైకి ఎగబాకాయంటే ఇప్పుడు జొమాటో జమానా ఏ స్థాయిలో నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. మొత్తమ్మీద సీఈవో, కో–ఫౌండరైన దీపీందర్, భార్యతో పాటు డెలివరీ బాయ్స్ అవతారాలెత్తి ఇప్పుడు మరోసారి వార్తల్లో చర్చయ్యారు.

**- రమణ కొంటికర్ల**

## పాలపోలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం పటణంలోని పాలపోలమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మారుమూల ప్రాంతాల నుంచి కూడా భక్తుల రావడంతో కొద్దిసేపు రద్దీ వాతావరణం ఏర్పడింది. కమిటీ సభ్యులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్యూపద్ధతిలో ప్రతిఒక్కరికి అమ్మవారి దర్శనం కలిగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ప్రదక్షిణలను కమిటీ సభ్యులు మధ్యాహ్నం రద్దు చేసి తిరిగి మూడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు అనుమతించారు.



## దసరావేళ రైల్వే ప్రయాణికులకు శుభవార్త

(సత్యంన్యూస్, ఆమదాలవలస)

రైలు ప్రయాణికులకు దసరా పండగ సందర్భంగా రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. రైలు ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కొన్ని ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేసింది. శ్రీకాకుళంరోడ్–విజయవాడ, శ్రీకాకుళం రోడ్–సికింద్రాబాద్ రైళ్లతోపాటు ఇప్పుడు విజయనగరంలో జరగబోయే పైడితల్లమ్మ అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10 నుంచి 16వ తేది వరకు విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం రోడ్‌కు ప్రత్యేక రైలు నడపనుంది. 08529 విశాఖపట్నంలో ఉదయం 10 గంటలకు బయలుదేరి సింహాచలం, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, పొందూరు మీదుగా శ్రీకాకుళం రైల్వేస్టేషన్‌కు 12.30 చేరుకొని, అదేరోజు మధ్యాహ్నం 08530 నెంబరు రైలు 1.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 15.55 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని రైల్వే అధికారులు తెలిపారు.




| 08529 ARR/DEP | STATION NAME | 08530 ARR/DEP |
|---|---|---|
| 10:00 | VISAKHAPATNAM | 15:55 |
| 10:15/10:17 | Simhachalam | 15:15/15:17 |
| 10:33/10:35 | Kottavalasa | 15:05/15:07 |
| 11:05/11:10 | Vizianagaram | 14:35/14:40 |
| 11:35/11:37 | Chipurupalli | 14:03/14:05 |
| 11:54/11:56 | Ponduru | 13:43-13:45 |
| 12:30 | SRIKAKULAM ROAD | 13:30 |

## ‘టెంపర్’ టైంలో గొడవకు కారణం ఏంటి??

టాలీవుడ్ యంగ్ టైగర్‌కు టెంపర్ సినిమాకు ముందు వరకు వరుసగా ఎదురు దెబ్బలు తగిలాయి. శక్తి, రభస, రామయ్య వస్తావయ్య ఇలా వరుస పెట్టి డిజాస్టర్ సినిమాలతో ఎన్టీఆర్ కెరీర్ ఒక్కసారిగా పాతాళంలోకి వెళ్లిపోయింది. 2015లో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన టెంపర్ సినిమాతో ఎన్టీఆర్ విజయ యాత్ర ప్రారంభమైంది. ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఏడు వరుస సూపర్ డూపర్ హిట్ సినిమాలతో ఎన్టీఆర్ తిరుగులేకుండా దూసుకుపోతున్నారు. ఎన్టీఆర్ క్రేజ్ ఇప్పుడు పతాక స్థాయిలో ఉంది. ఇక టెంపర్ సినిమా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కకగా.. బండ్ల గణేష్ ఈ సినిమాకు నిర్మాత, కాజల్ అగర్వాల్ హీరోయిన్గా నటించింది. వక్కాంతం వంశీ రైటర్గా పనిచేశారు. ఎప్పుడో ఢిల్లీలో జరిగిన నిర్భయ హత్యను ఆధారంగా చేసుకుని అద్భుతమైన కథ రాసుకున్నారు వంశీ. పూరి జగన్నాథ్ చెప్పిన కదా ఎన్టీఆర్ కు నచ్చలేదు. వంశీ కథ గురించి పూరి దగ్గర ప్రస్తావించడంతో పూరి అదే కథతో ఎన్టీఆర్‌తో టెంపర్ సినిమా తీసేందుకు రెఢీ అయ్యారు. ఇక టెంపర్ కూడా తొలి రోజు.. తొలి ఆట నుంచే సూపర్ డూపర్ హిట్‌టాక్‌తో దూసుకు పోయింది. అయితే ఈ సినిమా షూటింగ్ టైంలో రెండు గొడవలు జరిగాయి. నిర్మాత బండ్ల గణేష్‌కు, ఎన్టీ ఆర్‌కు ఎక్కడో తేడాకొట్టింది. ఒకానొక టైం లో




ఎన్టీఆర్, బండ్ల గణేష్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో పాటు.. గణేష్‌ని అసలు సెట్ లోకి కూడా రావద్దు అన్నారన్న గుసగుసలు వినిపించాయి. ఇక కథ ఇచ్చిన వంశీకి.. బండ్ల గణేష్ మాట్లాడుకున్న రెమ్యూనరేషన్ ఇవ్వలేదని.. చాలా రోజుల తర్వాత ఇచ్చిన చెక్కు కూడా బౌన్స్ అయిందని వంశీ ఆరోపించారు. వంశీ తప్పనిసరి పరిస్థితులలో బండ్ల గణేష్ మీద చెక్ బౌన్స్ కేసు కూడా పెట్టాల్సి వచ్చింది.

- తెలుగు లైవ్స్.కామ్ సౌజన్యంతో...

## కొత్త హెయిర్ స్టైల్.. క్రేజీ శారీ.. అనసూయ అదుర్స్!

ఎన్ని మోడ్రన్ డ్రెస్సులు వేసినా.. చీరలో తెలుగు అమ్మాయిలు భలేగా ఉంటారు! ఎంతో అందంగా కనిపిస్తూ కనువిందు చేస్తారు! అందుకే చీరలకు అంతలా క్రేజ్ ఉంటుంది. ఏ మోడల్ శారీ అయినా పర్లేదు.. అందులో ఉండే అందమే వేరు! అయితే యాంకర్ కమ్ నటి అనసూయ చీర కడితే.. అందమే అసూయ పడేలా ఉంటుంది. చీరలో ఆమె అందాల ఆరబోతకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఎంతో మంది ఆమె ఫాలోవర్స్.. అనసూయ శారీ మూమెంట్స్ కోసం వెయిట్ చేస్తుంటారు. ఇప్పుడు వారి కోసమే అనసూయ కొత్త పిక్స్ షేర్ చేశారు. పర్పుల్ కలర్ చీరలో దిగిన ఫోటోలను పోస్ట్ చేశారు. అందులో అనసూయ ఎంతో అందంగా కనిపిస్తున్నారు. కొత్త హెయిర్ స్టైల్ తో క్రేజీగా మైమరపిస్తున్నారు. తన లుక్స్ తో మాయ చేస్తున్నారు. రకరకాల పోజులతో ఆకట్టుకుంటున్నారు. షైనింగ్ స్కిన్ టోన్ తో అట్రాక్టివ్ గా కనిపిస్తున్నారు. అదే సమయంలో చక్కటి ఫిలాసఫీని రాసుకొచ్చారు. ఏపీ నర్సంపేటలోని ఓ షాప్ ఓపెనింగ్ కు ముద్దుగుమ్మ.. ఇలా రెడీ అయ్యి వెళ్లారు. “వయసు పెరిగే కొద్దీ.. జ్ఞానం ఎక్కువ అయ్యి కొద్దీ.. నా ఫోకస్ అంతా నేను ఏ విధమైన మహిళగా ఉండాలి.. ఇతరులకు ఏ విధంగా ఆదర్శంగా ఉండాలనే అంశం మీద ఉంది. నన్ను నేను జడ్జ్ చేసిన ప్రతిసారి కూడా ఎదుట వ్యక్తులను అర్థం చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. నన్ను షేమింగ్ చేసిన ప్రతిసారీ నా మనసును నిశ్చలంగా ఉంచుకోవడానికి కృషి చేశాను. ఎవరైనా నన్ను రిజెక్ట్ చేస్తే యాక్సెప్ట్ చేయడం నేర్చుకున్నాను. నా ఎక్స్పీరియన్సెస్ నన్ను మార్చాయి” అంటూ రాసుకొచ్చారు. అదే సమయంలో తాను హర్ట్ అయిన ప్రతిసారి కూడా ప్రజలు తనను హర్ట్ చేస్తున్నారని అనుకోవడం లేదని అనసూయ తెలిపారు. వాళ్ల గురించి ఆలోచించి తానే తనను హర్ట్ చేసుకుంటున్నట్టు గుర్తించానని చెప్పారు. ప్రస్తుతం అనసూయ కొత్త పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె పిక్స్ సూపర్‌గా ఉన్నాయని కొందరు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఫిలాసఫీ అదిరిపోయిందని మరికొందరు చెబుతున్నారు. ఇన్స్పిరేషనల్‌గా ఉందని ఇంకొందరు అంటున్నారు. అయితే బుల్లితెరపై యాంకర్‌గా ఓ వెలుగు వెలిగిన ముద్దుగుమ్మ.. సడెన్‌గా సినిమాల్లోకి వచ్చేశారు. స్మాల్ స్క్రీన్‌కు పూర్తిగా గుడ్‌బై చెప్పారు. ఇప్పుడు పలు షోస్‌లో మళ్లీ కనిపిస్తున్నారు. బుల్లితెర ప్రియులను అలరిస్తున్నారు. అదే సమయంలో వరుస సినిమా అవకాశాలు అందుకుంటున్నారు. మేకర్స్ కు ఫేవరేట్ యాక్ట్రెస్ గా మారిపోయారు!

త్వరలో రానున్న పుష్ప–2





## లోకేష్ కనగరాజ్ మూవీలో సంయుక్త

దక్షిణాదిలో టాప్ దర్శకుడిగా చలామణీ అవుతున్నాడు లోకేష్ కనగరాజ్. తను చేసేవన్నీ బడా సినిమాలే. ప్రస్తుతం రజనీకాంత్‌ని ‘కూలీ’గా చూపించబోతున్నాడు. ఈ సినిమా సెట్స్‌పై ఉంది. మరోవైపు నిర్మాతగా ఓ సినిమా చేస్తున్నాడు. లారెన్స్ హీరోగా రూపొందుతున్న ‘బెంజ్’ చిత్రానికి లోకేష్ నిర్మాత. అంతే కాదు.. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే కూడా అందించాడు. బక్కియరాజ్ కన్నణ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో కథానాయికగా సంయుక్త మీనన్‌ని ఎంచుకొన్నారు. లారెన్స్‌తో సంయుక్తకు ఇదే తొలి చిత్రం. ప్రస్తుతం బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా రూపొందుతున్న ఓ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది సంయుక్త. ‘బెంజ్’ ఓ యాక్షన్ థ్రిల్లర్. ప్రస్తుతం షూటింగ్ జరుపుకొంటోంది. మరోవైపు రమేష్ వర్మతో ఓ సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడు లారెన్స్. ఏ స్టూడియోస్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ దసరాకు ప్రీలుక్ పోస్టర్ విడుదలయ్యే అవకాశం వుంది. నవంబరు నుంచి చిత్రీకరణ మొదలవుతుంది. ఈ చిత్రానికి ‘కాలభైరవ’ అనే టైటిల్ ఫిక్స్ చేశారని ప్రచారం జరుగుతోంది. సోషియో ఫాంటసీ నేపథ్యంలో సాగే సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేశారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే లారెన్స్ అందించినట్టు సమాచారం. రమేష్ వర్మ దర్శకత్వంలో రానున్న ‘కిల’ రీమేక్‌లో కూడా లారెన్స్ హీరోగా నటిస్తున్నారన్న ప్రచారం జరిగింది. అయితే.. రమేష్ వర్మ మాత్రం ఈ కథకు మరో హీరోని వెదికి పట్టుకొనే పనిలో బిజీగా ఉన్నారని టాక్.

- తెలుగు 360.కామ్ సౌజన్యంతో...


# మోడీ కృషి వెలకట్టలేనిది

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

హైందవ ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న కృషి వెలకట్టలేనిదని శ్రీకూర్మం ఆలయ కార్యనిర్వహణాధికారి జి.గురునాధరావు అన్నారు. మంగళవారం నగరంలోని ఆదిత్యా జుంబా నడక సంఘం ఆధ్వర్యంలో విశాఖపట్నం నుంచి కోల్‌కతా సైకిల్‌పై వెళ్తున్న మహేంద్ర అనే యాత్రికునికి శ్రీకాకుళంలో స్వాగతం పలికారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహేంద్రకు సంఘీభావం తెలిపారు. ఆరోగ్య భారత్ సాధనకు సైకిల్ యాత్ర ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. దసరా పండగ సందర్భంగా కలకత్తా కాళీమాతను దర్శించుకునేందుకు విశాఖ జిల్లా అచ్చుతాపురం నుంచి కోల్‌కతా వెళ్తున్నానని సాహస యాత్రికులు మహేంద్ర తెలిపారు. వారం పాటు ఈ యాత్ర సాగుతుందని, దారి పొడుగునా హైందవ ధర్మ ప్రచార కార్యక్రమాలు చేసుకుంటూ యాత్ర సాగిస్తున్నట్లు తెలిపారు. ఆదిత్యా జంబా డాన్స్ బృందం సాహస యాత్రికునికి అపూర్వ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆదిత్యా జుంబా డాన్స్ ప్రతినిధులు బి.దేవీప్రసాద్, కింతలి సాయికుమార్, బి.గారయ్య, బి.రామకృష్ణ, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ట్రస్ట్ జిల్లా కన్వీనర్ శాసపు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మిగా విజయదుర్గ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

రెడ్డిక వీధిలోని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా 17వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బస్వా రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పూజల్లో అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని గులాబీ వర్ణ వస్త్ర అలంకరణ చేశారు. అలాగే నేరేడు ఫల నివేదన, చామంతి పూలతో పూజ, వాడాంబరాలతో అలంకరణ చేశారు. పెరుగన్నం నివేదన అర్పించారు. సాయంత్రం 5గంటల నుంచి లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నట్టు శ్రీ విజయదుర్గ యువజన సంఘం సభ్యులు తెలిపారు.

# కేన్సర్ పేషెంట్‌కి సిక్కోలు సేవాసమితి సాయం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

గార గ్రామానికి చెందిన పొట్నూరు నవీన చిన్న షాప్‌లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కొద్దిరోజుల క్రితం ఆరోగ్యం బాగులేక ఆసుపత్రికి వెళ్లగా పరీక్షలు చేసిన వైద్యులు పాంక్రియాస్ కేన్సర్ అని చెప్పారు. ఇప్పటికే స్తోమతకు మించి ఖర్చు పెట్టారు. భర్త లేకపోవడం, ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితి. విజయవాడలో ఈ వైద్యానికి రూ.3లక్షల వరకు ఖర్చవుతుందని తెలపడంతో ఏం చేయాలో తెలియక సహాయం కోసం సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితిని సంప్రదించింది. ఆమెకు సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి తరఫున రూ.10వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అవినాష్, శేఖర్, కోటి, చరణ్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న పర్మినెంట్, ఔట్ సోర్సింగ్, ఇంజినీరింగ్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం గౌరవాధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు సమయానికి ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్‌లు ఇవ్వాలని, నగర విస్తీర్ణం ప్రాతిపదికన మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచి కార్మికులపై పని భారం తగ్గించాలని, తదితర పలు డిమాండ్ల పరిష్కారం కోరుతూ నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావును మంగళవారం కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జె.గురుమూర్తి, సహాయ కార్యదర్శి ఎన్.పార్థసారథి, ఆర్.గణేష్, సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షుడు వై.శ్యామలరావు, ముకేష్ కుమార్, ఎస్.సతీష్, శ్రీనివాసరావు, రాజేశ్వరి, మాధురి, జయశ్రీ, సుజాత, వి.రాజులు పాల్గొన్నారు.



# ఘనంగా కుంకుమపూజలు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సంప్రదాయ వెడ్డింగ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నగరంలోని 80 అడుగుల రోడ్డులో అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్లుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, నగర శాఖ అధ్యక్షుడు ఎస్.విజయకుమార్, సంప్రదాయం ప్రతినిధులు తరుణ్ సాయిరెడ్డి, గణేష్ రెడ్డి, భవానీ మాతలు ధనలక్ష్మి, ఆమని, నగరంలోని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మొండేటివీధిలోని శ్రీశ్రీశ్రీ లలితాదేవి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం శ్రీచక్రార్చన, అమ్మవారికి ముగ్రాటలతో గ్రామప్రదర్శన ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో విశిష్ట అభిషేకాలు చేసినట్లు మొండేటివీధి షిర్డీసాయి సేవా సంఘం తెలిపింది.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం




శ్రీకాకుళం పట్టణం నానుబాలవీధిలోని శ్రీ విజయదుర్గ అమ్మవారు శ్రీ మహాలక్ష్మిగా మంగళవారం దర్శనమిచ్చారు. అందులో భాగంగా పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆరవల్లి సూర్య నారాయణశర్మ, ఫణిశర్మ తెలిపారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

# కళింగులకు టీడీపీ మొండిచెయ్యి సరికాదు

(సత్యంన్యూస్, పొందూరు)



రాజకీయ, సామాజిక చైతన్యం కలిగిన కాళింగ సామాజికవర్గానికి రాష్ట్ర టీడీపీ మొండి చెయ్యి చూపడం మంచిది కాదని, దీన్ని సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో రాష్ట్రంలో ఉన్న తమ సామాజికవర్గం పార్టీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి వస్తుందని తోలాపి మాజీ ఎంపీటీసీ పొన్నాడ అప్పారావు అన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో జిల్లాకు రెండు కేబినెట్ మంత్రులు, ఒక స్పీకర్ పదవి ఇచ్చిందని, ఇప్పుడు జిల్లాలో ఇద్దరు కాళింగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు ఉంటే ఒకరికైనా ప్రభుత్వంలో చోటు దక్కకపోవడం దురదృష్టకరమన్నారు. రాజుల కాలం నుంచి కాళింగులు తాము నమ్ముకున్నవారి కోసం క్రమశిక్షణతో పని చేసేవారని, అశోక్ చక్రవర్తి కళింగ సామ్రాజ్యంపై దండయాత్ర చేస్తే, ఆయనపై పోరాడి అతనిలో మానసిక ప్రవర్తన తీసుకువచ్చామన్నారు. బ్రిటీష్ కాలంలో అనేక ఉద్యమాల్లో భాగస్వాములైన వీరగున్నమ్మ, మార్పు పద్మనాభం వంటివారు ఈ సామాజికవర్గానికి చెందినవారేనని ఆయన గుర్తుచేశారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గౌతు లచ్చన్నను అరెస్ట్ చేయడానికి వస్తే ఆయనను దాచిపెట్టిన సామాజికవర్గం తమదేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఈ జిల్లాలో ఎంపీలుగా బొడ్డేపల్లి రాజగోపాలరావు, అప్పయ్యదొర, కణితి విశ్వనాధంలను గెలిపించుకున్నామని, టీడీపీ తమ నిబద్ధతను గుర్తించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



శ్రీకాకుళం జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.కృష్ణప్రసాద్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. కృష్ణప్రసాద్ శ్రీకాకుళం వీఆర్ నుంచి సీసీఎస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

– సత్యంన్యూస్, శ్రీకాకుళం

# జోన్‌కాన్ ఇంద్రోత్సవంలో జేసీఐ సన్‌రైజర్స్

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్‌కు గౌరప్రదమైన అవార్డులు దక్కాయని అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బగాది మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ కాకినాడ ఫ్యాబ్రిన్ కన్వెన్షన్‌లో జరిగిన జోన్ కాన్ ఇంద్రోత్సవంలో జేసీఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్‌కు వివిధ విభాగాల్లో అవార్డులు రావటం ఆనందంగా ఉందన్నారు. బెస్ట్ లోకల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది జోన్ విభాగంలోనూ, లోకల్ గ్రోత్ అండ్ డెవలప్మెంట్ విభాగంలోనూ, పబ్లిక్ రిలేషన్స్ విభాగంలోనూ ప్రధమ బహుమతిని అందుకున్నామన్నారు. అలాగే బెస్ట్ సెక్రెటరీగా సింగూరు ప్రవీణ్ కుమార్, బెస్ట్ జోన్ ట్రైనర్‌గా దూసి సంతోష్ అవార్డులు అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నగరంలో ప్రముఖులు అవార్డు గ్రహీతలను అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో పాటు, విద్యార్థి దశ నుంచి ఉత్తమ నాయకులుగా తయారవటంలో తర్ఫీదునివ్వడంలో జేసిఐ సన్‌రైజర్స్ విజయం సాధించిందన్నారు.



# పదోన్నతి అక్రమాలపై విచారణ జరపాలి

(సత్యంన్యూస్, సీతంపేట)

సీతంపేట ఐటీడీఏ పరిధిలో గిరిజన పోస్ట్‌మెట్రిక్ స్కాలర్షిప్ వసతి గృహాలలో పని చేస్తున్న హెచ్‌డబ్ల్యూవోలు ఇచ్చే పదోన్నతి అక్రమాలపై విచారణ జరిపించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సహాధ్యక్షులు బోనెల రమేష్ కోరారు. ఈమేరకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. పర్మినంట్ సీనియార్టీ లిస్టు కచ్చితంగా రూపొందించిన తర్వాతే పదోన్నతులు కల్పించాలని, అక్రమంగా పదోన్నతులు కల్పించారని, అందుకే తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూవో ఎన్.రాంబాబు పాల్గొన్నారు.



# సాగునీటి కాలువ కబ్జా



(సత్యంన్యూస్, పలాస)

**మందస ప్రవేశ ద్వారం దరిలోని గోపాలసాగరం (చెరువు) సాగునీటి కాలువ పూర్తిగా కబ్జాకు గురైంది. జెడ్పీ హైస్కూల్ సమీపంలో ఉన్న ఈ కాలువ బాహాటంగా కబ్జాకు గురైనా చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికార శాఖలు నిద్రావస్థలో ఉన్నాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..**

మందస గోపాల సాగరం సాగునీటి చెరువుకి సంబంధించి సాగునీటి కాలువ ద్వారా మందస బైరి సారంగాపురం, ఉమ్మగిరి, రాధాక్రిష్ణపురం, సొండిపూడి తదితర గ్రామాలకు చెందిన సుమారు వెయ్యి ఎకరాల భూములకు ఏటా సాగునీరు అందుతుంది. ఇంతటి ప్రాధాన్యత గల సాగునీటి కాలువల్లో ఒక కాలువ కబ్జాకు గురైంది. కాలువను కబ్జా చేసి ఆక్రమణదారులు భవనాల నిర్మాణం చేపడుతున్నారు. ఈ కాలువ కబ్జాకు గురి కావడంతో వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే రైతాంగం పొలాలు ముంపునకు గురవడంతో పాటు, బైరి సారంగాపురం, పితాతోలి గ్రామాల రోడ్లు వరద ప్రమాదానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే కాలువను కబ్జా చేసి ఆక్రమణదారులు భవన నిర్మాణలు చేపట్టగా, అప్పట్లో పలాస ఆర్డీవో బి.సీతారామమూర్తి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టారు. మళ్లీ ఆక్రమణదారులు ఇదే కాలువ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఆక్రమణదారులతో స్థానిక యంత్రాంగం కుమ్మక్కయి నిద్రావస్థలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మందస–హరిపురం ప్రధాన రహదారి పక్కనే పబ్లిక్‌గా సాగునీటి కాలువ కబ్జాకు గురవుతున్నా స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోక చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కబ్జాకు గురైన సాగునీటి కాలువ స్థలం సుమారు రూ.50 లక్షలు విలువ ఉంటుందని పరీలకులు అంచనా వేస్తున్నారు. తక్షణమే జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.





YOUR TRUSTED PARTNER IN THE DISTANCE EDUCATION SECTOR.
SriAaKaSa
Join our Earn while Learn program and get a job within 40 days after joining.
LAST DATE: AUGUST-28
91330 06999 Courses 92466 36411
10th, Intermediate
BA (all groups), B.Com, BLiSc, B.SC (all groups), BBA, BCA (with Market trending specialisations)
MA (all subjects), M. Com, MBA, MCA, M. SC (All Subjects), MLiSc, M.Tech
Computer Applications, Cyber Security, Digital Marketing, Hospital Management, Tourism Management

ఎం.ఇర్షాద్
USHA ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషన్లు, ఫ్యాషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

MNM
బెంగుళూర్ అయ్యంగార్ బేకరి
BSNL ఆఫీస్ ప్రక్కన, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
సెల్: 76759 18522

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు, మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ. వాళ్ల కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
E-mail: sriswarnajewelleries@gmail.com

జై శ్రీమన్నారాయణ
శ్రీ క్రిష్ణ ఆన్‌లైన్ సర్వీసెస్
మావద్ద అన్ని రకముల జాబ్ అప్లికేషన్స్ ఆన్‌లైన్ చేయబడును.
సెల్: 93938 41308
రైల్వే రిజర్వేషన్లు, బస్ రిజర్వేషన్ సదుపాయం కలదు.

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE WOMEN'S COLLEGE ROAD, SRIKAKULAM - 532 001

# రూ.20 లక్షలకు 250 ఎకరాలు రాసిచ్చేశారు

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళన చేస్తున్నా అధికారులు స్పందించడం లేదు. ఇదే మాదిరిగా సోంపేట మండలం కొర్లాం రెవెన్యూ పరిధిలో అగ్రహారం చెరువు ఆయకట్టు కింద ఉన్న కొర్లాం, పాలవలస పంచాయతీలోని కుమ్మరిపాడు, లక్కవరానికి చెందిన సుమారు 160 మంది రైతుల 210 ఎకరాల జిరాయితీ భూమిని రీ-సర్వేలో ఒడిశాకు చెందిన భువనేశ్వర్ పాడి పేరుతో నమోదుచేసి ఎల్‌పీఎం (సర్వే నెంబరు లెక్క)ను జనరేట్ చేశారు. చిత్రమేమిటంటే కొర్లాం పంచాయతీ పరిధిలోని హుకుంపేట కాలనీలో 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న కాలనీ, బారువ రోడ్డులో ఐదు ఎకరాల్లో నిర్మించిన ప్రభుత్వ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రీసర్వేలో భువనేశ్వర్ పాడి పేరు మీద మార్చేశారు. దీనికోసం అప్పటి ప్రభుత్వ పెద్దలు రంగంలోకి దిగి వారికి అనుకూలమైన రెవెన్యూ అధికారిని బదిలీపై తీసుకువచ్చి రీసర్వే తంతును పూర్తిచేశారు. టెక్కలి వైకాపా నాయకుడిగా చెప్పుకునే వ్యక్తితో విశాఖ ఎంపీ ఒకరితో జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడించి ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ వైవీ ప్రసాద్ ద్వారా ఈ పనిని పూర్తి చేశారని భోగట్టా. డీటీగా ఉన్న ప్రసాద్‌కు తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించి సోంపేటకు తీసుకువెళ్లారు. దీని వెనుక రెవెన్యూ ఉన్నతాధికారుల హస్తముందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున భూ రికార్డులను మార్చే ప్రక్రియ ఒక్క రెవెన్యూ అధికారుల వల్లే కాదు. దీనివెనుక అప్పటి ప్రభుత్వ పెద్దలు ఉన్నారని ఆరోపిస్తూ సదరు రైతులు సోమవారం గ్రీవెన్స్‌లో జేసీకి వినతి అందించి న్యాయం చేయాలని కోరారు.

**అంతా ముందస్తు పథకం మేరకే..**

భూముల రీసర్వే ప్రారంభించిన సమయంలో ప్రణాళిక ప్రకారం ఒడిశాలోని గంజాం జిల్లా పాత్రుపురం పంచాయతీ జయంతిపురానికి చెందిన భువనేశ్వర పాడి వారసుడు క్రిష్ణచంద్ర పాడి కొర్లాం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 50 నుంచి 110 వరకు ఉన్న సుమారు 210 ఎకరాలను తమ భూమిని రైతులు ఆక్రమించి సాగు చేస్తున్నారని అప్పటి సీఎంవో అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, స్థానిక తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు తర్వాత భువనేశ్వర్ పాడి మనుమడు క్రిష్ణచంద్ర పాడి గత ఏడాది జూన్‌లో అప్పటి సోంపేట తహశీల్దార్ వైవీ ప్రసాద్‌ను కలిశారు. తర్వాత రైతుల పేర్ల స్థానంలో భువనేశ్వర్ పాడి పేరు నమోదైంది. ఆయన పేరు మీదనే 811, 812, 813, 814, 815, 816, 817, 819, 820, 821, 827, 872, 532 ఎల్‌పీ నెంబర్లు జనరేట్ చేశారు. సదరు భూమికి సంబంధించిన హక్కు పత్రాలు లేకపోయినా భువనేశ్వర్ పాడి కుమారుడు క్రిష్ణచంద్ర పాడి ఏం చెప్తే అది చేసేశారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులు రూ.20 లక్షలు తీసుకున్నారన్న విమర్శలున్నాయి. 1965లో భువనేశ్వర పాడి తండ్రి నుంచి కొనుగోలు చేసిన భూములపై 160 మంది రైతులకు పూర్తి స్వాధీన హక్కులు పొందారు. అప్పట్నుంచి రైతుల ఆధీనంలోనే ఉంది. వీరందరి వద్ద 1బి, అడంగల్ ఒరిజినల్ పత్రాలు ఉన్నాయి. భూముల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు 160 మంది రైతుల పేరుతోనే జరుగుతున్నాయి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటున్నారు. ఈ-క్రాప్‌లో ఆ సర్వే నెంబర్లలో సదరు రైతుల పేరుతో నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం పెట్టుబడి సాయంగా రైతుభరోసాను జమ చేస్తుంది. తిత్లీ సమయంలో పంటలకు పరిహారం కూడా అందించారు. పంటలకు ఇన్సూరెన్స్ చెల్లిస్తుంది. ఏ ఆధారం లేకుండా క్రిష్ణచంద్ర పాడి 210 ఎకరాల భూములను తనకు చెందినవని ఫిర్యాదు చేయడం, వాటిని రీసర్వేలో ఎల్‌పీ నెంబర్లు కేటాయించడం జరిగిపోయాయి.

**రెవెన్యూ సిబ్బంది పాత్ర**

ఈ వ్యవహారంలో సోంపేట సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ అదనపు బాధ్యతలతో తహసీల్దార్‌గా పనిచేసి ప్రస్తుతం కలెక్టర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న వైవీ ప్రసాద్, రీసర్వే డీటీ గౌరీశంకర్, మండల సర్వేయర్ తిరుపతిరావు, వీఆర్‌వో తిరుపతిరావు ప్రధాన సూత్రధారులని సోమవారం గ్రీవెన్స్‌లో జేసీకి రైతులు చెప్పుకొచ్చారు. రెవెన్యూ సిబ్బంది మాత్రం తాము రీసర్వే సమయంలో 160 మంది రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, ఆ తర్వాత భువనేశ్వరపాడి పేరుతో ఎల్‌సీఎం ఎలా నమోదైందో తెలియదని చెబుతున్నారు. వంశపారంపర్యంగా సంక్రమించిన భూముల్లో 160 మంది రైతులు వరి, నువ్వు పంటలు సాగు చేస్తున్నారు. వైకాపా హయాంలో 2023 ఆగస్టులో అధికారులు చేపట్టిన భూసమగ్ర సర్వే సమయంలో 160 మంది రైతులను పొలాల్లోకి తీసుకొచ్చి ఫొటోలు తీసి వివరాలను నమోదు చేశారు. తమ భూములకు రక్షణ ఉంటుందని, శాశ్వత పట్టాలు పొందవచ్చని అంతా అనుకున్నారు. సరిగ్గా ఏడాది గడిచింది. బ్యాంకు రుణాల రెన్యువల్ కోసం 1బి, అడంగల్ కాపీలు సమర్పించాల్సి రావడంతో వారంతా మీ-సేవ కేంద్రాలకు వెళ్లారు. సర్వే నెంబర్లు చెప్పి తమకు ప్రింట్లు ఇవ్వాలని అడిగిన వారికి మీసేవా నిర్వాహకుల నుంచి ఊహించని సమాధానం ఎదురైంది.

**అనుభవ హక్కులున్నా..**

ఆ సర్వే నెంబర్లల్లో రైతుల పేర్లు లేవని, వేరే వ్యక్తి పేరు చూపుతోందని చెప్పడంతో వారంతా అవాక్కయ్యారు. రైతులు స్థానిక తహశీల్దార్, పలాస ఆర్డీవో కార్యాలయాలకు వెళ్లి మొరపెట్టుకున్నా ఎవరూ స్పందించలేదు. రైతులు ఆందోళన చేశారు. రెవెన్యూ అధికారులెవరూ స్పందించకపోవడంతో సోమవారం బాధిత రైతులు జేసీని కలిసి విన్నవించారు. దీనికి పరిష్కారం చూపించి న్యాయం చేయాలని కోరారు. జేసీకి సమస్యను విన్నవించడానికి వచ్చిన బాధిత రైతులను కలెక్టర్ సీసీ ప్రసాద్ కలిసి అంతా సర్దుకుంటుందని, వారం రోజుల్లో వ్యవహారం చక్కబెడతానని చెప్పి పంపించినట్లు బాధితులే చెబుతున్నారు. మీ-భూమి వెబ్‌సైట్‌లో రైతుల పేర్ల స్థానంలో భువనేశ్వర్ పాడి పేరుతో ఇనాం భూములుగా కనిపిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఈ భూములు సెటిల్డ్ ఇనాంగా ఎస్ఎల్ఆర్‌లో ఉన్నట్టు రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు. రైతుల వద్ద రిజిస్టర్ డాక్యుమెంట్లు ఉన్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో రైతులతో పాటు భువనేశ్వర పాడి పేరును చేర్చి మొత్తం 13 ఎల్‌పీ నెంబర్లలో భూమితో పాటు సమీపంలోని కాలనీ, సబ్‌స్టేషన్‌తో కలిపి మొత్తం 250 ఎకరాలు లాక్ చేసినట్టు చెబుతున్నారు.

# ‘ఆసరా’ ఆమ్యామ్యా వాస్తవమే!

(మొదటిపేజీ తరువాయి)

జమ చేయించుకున్న అంశంపై సంచలన సాయంకాల పత్రిక ‘సత్యం’లో వచ్చిన కథనంపై డీఆర్‌డీఏ అధికారులు స్పందించారు. సోమవారం డీపీఎంతో పాటు ఏపీఎంల బృందం గోవిందపురం క్లస్టర్ పరిధిలో రెయ్యపాడు గ్రామంలోని కొత్తమ్మ తల్లి గ్రూపులో ఉన్న 11 మంది సభ్యుల నుంచి వ్యక్తిగతంగా వివరణ తీసుకున్నారు. ఈ వ్యవహారంలో సీసీ ఉషారాణి అవినీతికి పాల్పడినట్టు గుర్తించినట్టు తెలిసింది. సీసీ లాగిన్ నుంచి నేరుగా వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధిదారుల ఖాతాలకు సొమ్ములు జమచేశారు. బ్యాంకు స్టేట్‌మెంట్ ప్రకారం రూ.1,10,807 రుణం ఉంది. అయితే దీన్ని మూడురెట్లు పెంచి రూ.4,33,209గా చూపించి అప్‌లోడ్ చేసిన విషయం బయటపడకుండా సీసీ ఉషారాణి జాగ్రత్తపడ్డారు. సీసీ లాగిన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలే ఫైనల్ అని నిర్ధారించి ఏపీఎం దాన్ని బ్యాంకులకు పంపించారు. నాలుగు విడతల్లోనూ అదే ప్రక్రియ కొనసాగింది. వాస్తవానికి ఈ వ్యవహారమంతా సంఘం సభ్యులు తీర్మానం ద్వారా చేయాలి. సోమవారం నాటి అధికారుల పరిశీలనలో తీర్మానాలు చేసిన దాఖలాలు కనిపించలేదని తెలిసింది. తీర్మానాలు చేసినట్టు సంఘం సభ్యులతో సంతకాలు చేయించిన సీసీ ఉషారాణి వాటిని మాయం చేసినట్టు సమాచారం. అధికారుల విచారణలో ఇదే అంశాన్ని సంఘం సభ్యులు చెప్పినట్టు విశ్వసనీయ సమాచారం. జమ చేసిన మొత్తంలో రూ.2 లక్షలు సీసీ ఉషారాణి సంఘం సభ్యుల నుంచి రికవరీ చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఇదే విషయాన్ని విచారణకు వచ్చిన అధికారుల ముందు సంఘం సభ్యులు లిఖిత పూర్వకంగా స్టేట్‌మెంట్ ఇచ్చినట్టు తెలిసింది.

**సీఎఫ్‌ల వేతనాల్లోనూ..**

గోవిందపురం క్లస్టర్ పరిధిలో సీసీగా విధులు నిర్వహిస్తున్న ఉషారాణి సీఎఫ్‌ల వేతనాలను కాజేసినట్టు ఆరోపణలున్నాయి. సీఎఫ్ వేతనాన్ని సీసీ ఉషారాణి ఆమె ఖాతాలో జమ చేయించుకున్నట్టు సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆమెపై గ్రీవెన్స్‌లో ఉన్నతాధికారులకు ఓ బాధితురాలు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన అధికారులు విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఏపీఎంను ఆదేశించారు. బాధితురాలికి వేతనం జమ కాలేదని, సీసీ ఖాతాలో జమైందని ఏపీఎం నిర్ధారించినా ఆ నివేదిక ఇవ్వకుండా అప్పటి అధికార పార్టీ నాయకులతో ఒత్తిడి చేయించి అడ్డుకొనే ప్రయత్నం చేసినట్టు తెలిసింది. దీనికి ఏపీఎం అభ్యంతరం వ్యక్తంచేయడంతో సదరు అధికారిని ఎన్నికలకు మూడు నెలల ముందు రాజకీయ బదిలీ చేశారు. సీసీపై ఫిర్యాదు చేసినందుకు బాధిత సీఎఫ్‌ను తొలగించాలని ఏపీఎం మీద ఒత్తిడి తెచ్చారు. సంఘాల తీర్మానం లేకుండా తొలగించడం సాధ్యం కాదని అధికారులు చెప్పడంతో మిన్నకుండిపోయారు. అప్పటి అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఈ వ్యవహారం మరుగున పడిపోయింది.

**రైతు సంఘాలు**

వైకాపా హయాంలో రైతుభరోసా కేంద్రాల పరిధిలో రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు సబ్సిడీపై అందించేందుకు రైతు సంఘాలు ఏర్పాటుచేసే బాధ్యతను సీసీలకే ప్రభుత్వం అప్పగించింది. రైతు సంఘాలను ఏర్పాటుచేసే క్రమంలో ఒక్కో సంఘం నుంచి రూ.5 వేలు వసూలుచేసినట్టు సీసీ ఉషారాణిపై ఆరోపణలున్నాయి. గోవిందపురం క్లస్టర్ పరిధిలో 10 సంఘాలు ఏర్పాటు చేయించి, వారి నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలుచేసినట్టు విమర్శలు ఉన్నాయి. పొదుపు సంఘాల ఖాతాల్లో వైఎస్సార్ ఆసరా నగదు జమలో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం బయటపడిందని గ్రామంలో చర్చ సాగుతుంది. వైకాపా హయాంలో ఉషారాణి ఆ పార్టీ నాయకుల అండతో అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడం, వైకాపా మద్దతు ఉండడంతో టీడీపీ నాయకులు ఆమెను ప్రస్తుత బదిలీల్లో సారవకోట మండలానికి ట్రాన్స్‌ఫర్ చేశారని చర్చ సాగుతుంది.



గార మండలం దీపావళి గ్రామంలో ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు. - సత్యంన్యూస్, గార


**అద్దెకొరకు**

శ్రీకాకుళంలో డే అండ్ నైట్ జంక్షన్ వద్ద గల లయా ల్యాబ్ బిల్డింగ్‌లోని సెకండ్ ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్ (22x150) కామన్ హాల్ మెడికల్ హోల్‌సేల్ షాపులకు గాని, డాక్టర్ ప్లాజాకు గాని, ఆఫీసులకు గాని అద్దెకు ఇవ్వబడును.

- సంప్రదించగలరు -

94403 72300, 98487 96626


## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

(సత్యంన్యూస్,శ్రీకాకుళం)

ఈనెల 5,6,7 తేదీల్లో విశాఖపట్నం జిల్లాలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలలో చైతన్య సహకార జూనియర్ కళాశాల విద్యార్థులు శ్రేష్ట హేమంత్ కుమార్, ముంత గాయత్రిలు విజేతలుగా నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జామి భీమాశంకర్‌రావు విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రతినిధులు కిరణ్ , సంపత్ కుమార్ శ్రీనివాసరావు, నాయుడు, కొచ్ మధుర తారకేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.





కొత్తూరు మండలం కర్లెమ్మ రెవెన్యూగ్రామ పంచాయతీ భూములు రీసర్వేలో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, భూ యజమానులకు న్యాయం చేయాలని కోరుతూ కొత్తూరు తహశీల్దార్ కె.రవిచంద్రకు వినతిపత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, రైతులు, పెదకోట యతిరాజు, గేదెల కృష్ణారావు తదితరులు.
- సత్యంన్యూస్, కొత్తూరు

## నాలుగు నెలల్లో ఎన్నో చేశాం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో ఎన్నో అభిశీద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశామని నగర టీడీపీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రైతు బాజార్లో టమోటా కౌంటర్ వద్ద టమోటాలను విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ధర పెరిగిన టమోటాను ప్రజా అవసరాలు నిమిత్తం రైతుబజార్లో కిలో రూ.50కే అందుబాటులోకి తీసుకురావడంపై సీఎం చంద్రబాబుకు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు, స్థానిక ఎమ్మెల్యే గొండుశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఉల్లి, టమోటా రేట్లు పెరిగాయన్నారు. నగరంలో రైతుబజార్‌లో ఆధార్‌కార్డుపై ఒక కిలో టమాటా రూ.50కే అందించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో 12 డివిజన్ ఇన్‌చార్జీ గండేపల్లి ఆనందరావు, యువ నాయకులు దేవళ్ళ విస్సు, తవిటయ్య, గుడి మౌళి, పోలమూరి ఈశ్వరరావు పాల్గొన్నారు



## సత్యసాయి క్రికెట్ లీగ్



(సత్యంన్యూస్,ఎచ్చెర్ల)

యువతలో లీడర్ షిప్ క్వాలిటీస్, ఐకమత్యం పెరగడానికి, శారీరిక మానసిక శక్తులు పెంపొందించడానికి సత్యసాయి క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాత్రుల లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం ఎచ్చెర్ల వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రికెట్‌మ్యాచ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో సమితి, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతీయస్థాయిలో ప్రశాంత నిలయంలో బాబా 100వ జన్మదిన వేడుకలు సందర్భంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. చీ పోటీల్లో జాతీయ క్రికెటర్లు పాల్గొంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, జోనల్ కన్వీనర్ శివన్నారాయణ, జిల్లా బాలవికాస్ రిసోర్స్ పర్సన్ చంద్రశేఖర్, శశికాంత్, శివ, చరణ్, సాయి కృష్ణ, దామోదర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 10న డీసీసీ సమావేశం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ నియామకం కోసం ఈనెల 10న సమావేశం నిర్వహించనున్నట్లు శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంబటి క్రిష్ణారావు తెలిపారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాధం వెంకట త్రినాధరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు, అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పంచాయతీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు హాజరు కావాలని ఆయన కోరారు.

## గుణ కుటుంబానికి జర్నలిస్టుల సహాయం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రెండు దశాబ్దాలుగా ఎలక్ట్రానిక్ మీడియా కెమేరామేన్‌గా పనిచేసి ఇటీవల మరణించిన బూరగాన గురునాధరావు (గుణ) కుటుంబానికి జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. ఇప్పటికే విడతలవారీగా జర్నలిస్టులు సంఘాలతో ప్రమేయం లేకుండా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుణ కుటుంబానికి ఆదుకోవడం అభినందనీయమని ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, ఏపీజేఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఎస్.జోగినాయుడు పేర్కొన్నారు. గుణ ద్వారా మీడియా సేవలు అందుకున్న వారంతా ముందుకొచ్చి వారి కుటుంబసభ్యులకే స్వయంగా సహాయమందించాలని కోరారు. గుణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేణుగోపాల్, జోగినాయుడు కోరారు. ఇప్పటికే ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. గుణ కుటుంబాన్ని కలిసిన వారిలో నారా ఉపాధ్యక్షుడు డోల శంకరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాసూరు సాయి, వీజేఎఫ్ అధ్యక్షుడు టెంక శ్రీను, మీడియా జేఏసీ ప్రతినిధులు, జర్నలిస్టులు ఎస్.విజయకుమార్, బి.శ్రీనివాసరెడ్డి, కొంక్యాన శివశంకర్, ధనుంజయ, ఎం.ఎ.వి.సత్యనారాయణ, కరకవలస సత్య, ఈశ్వరరావు, రహీమ్, బాలకృష్ణ, కస్పా విజయ్, కృష్ణ, శర్మ, శ్యామ్ తదితరులు ఉన్నారు.



## 14 నుంచి పల్లె పండుగ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



ఈనెల 14వ తేదీ నుంచి 20 వరకు వారం రోజుల పాటు ‘పల్లె పండుగ’ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పల్లె పండుగ కార్యక్రమాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సన్నద్ధతపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పంచాయతీలు పరిధిలో 3071 పనులను గుర్తించామని, వాటికి సంబంధించి రూ.249కోట్లు అంచనాలు వేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 2714 పనులకు సంబంధించి ప్రతిపాదనలకు అనుమతులు ఇచ్చి, అప్లోడ్ చేశామని, మిగిలినవి రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామని వివరించారు. ఆయా పనులకు ఎలాంటి ఇసుక కొరత లేదని, సిమెంట్‌కి సంబంధించి డీలర్లతో మాట్లాడుతున్నామని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని చెప్పారు.

గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజున గ్రామ సభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇచ్చా రని, అన్ని పనులకూ 14వ తేదీ నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేయించి, అంతే వేగంగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2500కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

సమావేశంలో డ్వామా పీడీ బి.సుధాకర్, జడ్పీ సీఈవో ఎల్ ఎన్ వి.శ్రీధర్‌రాజా, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి, సౌజన్య తదితరులు సమావేశంలో ఉన్నారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.